

ఇమ్మానేని హేమలత

కష్టాలు కలకాలం ఉండవు. ఈ ఆశాభావమే కష్ట సహిష్ణుతకు పట్టుగొమ్మ. కష్టాలు అన్నీ ఒక ఎత్తు. నీలాపనింద ఒక ఎత్తు. సాక్షాత్తూ శ్రీ కృష్ణుడే భరించలేని భారం సబల అయినా అబలయే అయిన ఆడది భరించగలదా?

---

**"పాపా!** ఆమె ఎవరమ్మా? మీ క్రొత్త టీచరా ఏమిటి?" అన్నారు రాఘవయ్యగారు క్రొత్తగా అలవాటు చేసుకుంటున్న చత్వారపు కళ్లద్దాలగుండా చూస్తూ, అప్పుడే స్కూలునుండి వచ్చిన కూతురుతో. "అవున్నాన్నా! ఆ క్రొత్త టీచరుగారేం, పాఠాలెంచక్కా, కథలంత బాగా చెప్తార్నాన్నా!" అంది కళ్ళు గిరగిరా త్రిప్పుతూ పదేళ్ల పాప. పాప మాటలు పూర్తయ్యీ అవ్వక ముందే "క్రొత్త పంతులమ్మ సంగతేనా చెప్పడం! అప్పుడే అనుకున్నా, స్వాములవారి చూపు పడకుండా ఉంటుందీ! నలభయ్యో పడి నడుస్తున్నా ఇట్లాంటి వేషాలకు మాత్రం లోటు లేదుగా!" అంటూ మూతి ముప్ఫై మూడు వంకర్లు త్రిప్పుతూ సాగదీసుకుంది


వారి సతీమణి కమలాంబ. "ఆగవే. అంతగా నోరు పారేసుకోవడం మంచిదికాదే! ఆ అమ్మాయి ఎవరో గాని అచ్చు మా రాజ్యంలాగే ఉంది సుమా! నిజంగా మా రాజ్యాన్ని భగవంతుడలా ఎందు కన్యాయం చేశాడో గాని తలుచుకుంటే గుండె చెరువౌతుంది." రాఘవయ్యగారి కంఠం రుద్ధమయింది. ఆయన కళ్ళు చెమ్మగిల్లాయి. కళ్ళముందు చిన్నిచెల్లి రాజ్యం అంతిమయాత్ర నాటి దృశ్యం కదులాడి మనసు కలత బారి పోయింది. అందరి లోకీ చిన్న చెల్లి రాజ్యం అన్నయ్యంటే ప్రాణం విడిచేది. వయస్సులో చాలా చిన్నది కావటాన అన్నయ్య దగ్గర అతి చనువేకాక భయ భక్తులతో కూడా మెలిగేది. ఆ చిన్నారిచెల్లిని అపురూపదంగా చూసే వా రాయన. తెలివితేటలు గల రాజ్యాన్ని పెద్ద చదువులు చదివించాలని సంబరపడేవారు. అప్పటికి బిడ్డల్లేకపోవటాన కమలాంబ కూడా రాజ్యాన్ని కన్నబిడ్డలాగే చూసేది. స్కూలు ఫైనల్ పరీక్షలు వ్రాసిన రాజ్యానికి రెండు రోజులు జ్వరం రావటం, మూడవ రోజు సూర్యాస్తమయంతోపాటు అన్నా వదినలచేతుల్లో కళ్ళు మూయటం కనుమూసి తెరిచినంతలో జరిగిపోయాయి. సంవత్సరంతిరక్కుండా ముప్ఫై దాటిన కమలాంబ కడుపు పండింది. రాజ్యమే ఈ రూపాన వచ్చిందనుకున్నారంతా. ఇదంతా పదేళ్లనాటి మాట. ఆ క్రొత్త టీచర్ని చూసి రాజ్యాన్ని చూసినంతగా రాఘవరావుగారి హృదయం స్పందించింది. "మనిషిని పోలిన మనుషులు" అనుకున్నారు. ఆయన కళ్లనిండా కమ్ముకున్న కన్నీటి పొరల్ని కొనగోటితో చిమ్ము కోవడం చూసి కమలాంబ మనసు గిలగిల్లాడింది.

• • •

మానవుల మనోగతి ననుసరించి కాలం గడవక ఒక్క రీతిగా వస్తూ పోతున్నాయి రోజులూ వారాలూ, నెలలూ. అయినా అవే ఘడియలు కొందరికి యుగాల్లా, అవే యుగాలు కొందరికి క్షణాల్లా భ్రమ కలిగిస్తున్నాయి. ఆ ఆదివారం నాడు శాంతిని వెంటబెట్టుకుని "అమ్మా టీచరు గారి దగ్గర ప్రయివేటు చెప్పించుకుంటానే" అంటూ వచ్చింది. కొద్ది రోజుల క్రితమే కమలాంబతో పరిచయ మేర్పరచుకొన్న శాంతి "నన్ను వేధించుకు తింటూంది . పిన్నిగారూ! అమ్మకు చెప్పమని నా దగ్గర గోల చేస్తూంది. సాయంత్రంపూ టలా పంపించండి. నాకూ ప్రొద్దుపోతుంది" అంది. "నీవు చెప్తానంటే నే వద్దంటానా! తల్లీ! అలాగే కానీ. మీ బాబాయికూడా చెప్పి పంపిస్తాగా!" అని కమలాంబ కబుర్లలోకి దిగింది. ఈ ఆరు నెల ల్లోనూ వీరే శాంతికి తోడూ నీడగా నిలిచి ఆదరించే వా రయ్యారు. అందుకు భగవంతుడికి మనసారా మ్రొక్కుకుంది శాంతి. మధ్యాహ్నం దాకా ఉండి ఇంటికొచ్చి తలుపు తెరిచేసరికి పోస్టుమన్ తయా రయ్యాడు. "ఎక్స్ప్రెస్ డెలివరీ నా కెవరు వ్రాస్తారా!" అనుకుంటూనే కవరుపై వ్రాతను చూచి ఉలిక్కిపడింది. తడబడుతూనే సంతకంచేసి కవరందుకుని లోని కొచ్చింది. చేతుల్లో కవరు అలానే ఉంది. ఆ వ్రాత, ఆ వ్రాత వెనుక అనుక్షణమూ తన మదిలో మెదిలే రూపురేఖలూ కళ్లముందు నిల్చి కల్లోలపరచసాగాయి. గాలికి తలుపు టపీమని మూసుకుంది. గడియవేసి వచ్చి కూర్చుండిపోయింది. కవరు విప్పాలనే ఆత్రాన్ని అదిమి పట్టింది ఆలోచన. తల గిర్రున తిరుగసాగింది.

• • •

"అలా అయితే నీ బ్రతుకేమవుతుందో తెలుసా! శాంతీ!" శేఖరం ప్రశ్న అది. "ఏమన్నా *కానీయండి. ఇప్పటికే నావాళ్లు జీవితంలో అన్నిటికీ* దూరమయ్యారు. ఇంకా నాశన మవటానికి వీల్లేదు. వెంటనే మీరు వెళ్లిపోవడం మంచిది." శేఖరం నెమ్మదిగా "వెళ్ళడానికి క్షణం కూడా పట్టదు శాంతీ! కాని వెళ్లడమంటూ జరిగితే ఇక ఈ జన్మలో మనం తిరిగీ కలుసుకోవడం జరుగదు. అయిన వారందర్నీ దూరం చేసుకున్నది నీకోసం శాంతీ! నీకోసం. ఏది లేకపోయినా నీవే నా సర్వస్వమనుకున్నందుకు ఫలిత మిదా! మీ వాళ్లిలా నమ్మించి ద్రోహం చేస్తారని తెలిసి ఉంటే కొంతవరకైనా జాగ్రత్త వహించే వాణ్ణి. వాళ్ళు అన్యాయం చేశారని నీకు అన్యాయం చెయ్యమంటావా! నా వాళ్ళు తిరిగి వెళ్తే తప్పకుండా ఆదరిస్తారు. కాని నిన్ను దూరం చేసుకుని జీవితాంతం విలపించాల్సి వస్తుంది. చెప్పు శాంతీ! ఏం చెయ్యమంటావో! చెప్పు శాంతీ!" "కానీయండి. ఈ విధంగా పరుల పంచన బ్రతికేకన్నా అదే నయమేమో!



విక్టోరియా టెర్మినస్ (బొంబాయి)
ఫోటో—బి. శ్యామ్‌సుందర్ (బొంబాయి-2)

మనకు భగవంతుడంతకన్నా వ్రాసి పెట్ట లేదేమో! లేకపోతే బ్రతికుండగా మనల్నెవ్వరూ దూరం చేయలేరనుకున్న నేనే మిమ్మల్నిదూరంగా వెళ్లమంటానా! ఏం పాపం చేసుకున్నామో! సుఖాబ్ధిలో మునక లెయ్యవలసిన వయసులో మనశ్శాంతి లేక చింతలకూ, వంతలకూ బానిసలమై కుమిలిపోతున్నామే! వెళ్తే తిరిగి రారనీ, నా జీవితంలో వెలుగనే దుండబోదనీ తెలుసు. అయినా సరే! మీ తల్లితండ్రుల ఇష్ట ప్రకారం ఇకపైనైనా నడుచుకుని వారు నిర్ణయించిన వారిని జీవిత భాగస్వామిగా స్వీకరించండి. నా జ్ఞాపకాన్ని మదిలోకి రానీయక ఆ అమాయకురాల్ని సుఖపెట్టండి. విధికి బానిసలం. బలీయమైన విధి మనల్నిలా క్రూరంగా దూరం చేస్తోంది.

నీడ పట్టున

ఫోటో—నటేష్ (మేలపేరుంపాళెం)






చలవచేసి
హాయి నిచ్చును

ఈ పరిమళ ఆయుర్వేద హేర్ ఆయిల్ (తలనూనె) – బెంగాల్ కెమికల్స్‌వారి పెర్ఫ్యూమ్డ్ బ్రాహ్మీ హేర్ ఆయిల్. శిరోజములు ఒత్తుగా పెరుగును. మెదడుకు చలవచేసి నరాలకు హాయి నిచ్చును. దీనిని నిత్యమూవాడిన మెదడుకు అలసట వుండదు. హాయిగా నిద్రపట్టును. ఎక్కువ మానసిక ప్రయాస, శ్రమగలవారికి ఎంతో మంచిది.

పెర్ఫ్యూమ్డ్
బ్రాహ్మీ
ఆయిల్




బెంగాల్ కెమికల్ వారి వస్తువు

NATIONAL-CAL-B-40 TG


# విధి బలీయం

అంతిమ క్షణంవరకూ మిమ్మల్ని తలుచుకుంటూ జీవిస్తాను జీవచ్ఛవంలా." శాంతి కంఠం జీర బోయింది. కళ్లవెంట జలజలా అశ్రువులు రాలాయి. తలవంచుకుని కూర్చుని విలపిస్తున్న శాంతి తల పైకెత్తి "శాంతీ!" అంటూ గుండెకు హత్తుకున్నాడు. వెక్కి వెక్కి ఏడ్చింది శాంతి. నిశ్శబ్దంగా శేఖరం తన కన్నీటితో శాంతి తల నభిషేకించాడు. తన శేఖరాన్ని తనమండి దూరం చేసిన తనవారి మధ్యనుండి బ్రతకడం అసహ్యమనిపించింది శాంతికి. కన్నవారిని సహితం కాదని తనకై తనవారి అండ నాశ్రయించిన శేఖరాన్ని మొదట్లో అంబారీ ఎక్కించినంత గౌరవించక పోయినా అగౌరవంగా మాత్రం చూసేవారు కారు. రాను రాను తమ మధ్య సాన్నిహిత్యం వృద్ధి పొందడంతోబాటు అందరి దృష్టి అతి వక్రంగా మారసాగింది. ఆ స్థితి పరాకాష్ఠ నందు కోవటం, శాంతిలో నిరసనభావం విజృంభించటం కారణంగా భవిష్యత్తును ఊహించగలిగి కూడా అందర్నీ ఎదిరించింది. తత్ఫలితంగా శేఖరం శాంతికి దూరమయ్యాడు. శాంతి తనవారి నుండి దూరమై స్వతంత్ర జీవితం ప్రారంభించింది. సంవత్సరం దాటిన తర్వాత మళ్లీ ఈనాడీ ఉత్తర మేమిటో అర్థంకాక తెల్ల బోతూంది శాంతి. పాతికేళ్ల జీవితాన్నెల్లీ బ్రతుకు మోయాలో! అందచందాలూ, ఆకర్షణలూ తనలో లేకపోయినా తరతరాలనుండి పురుష ప్రకృతిని పరవశపరిచే స్త్రీత్వమనేది తనలో ఉంది. అది చాలు ఈ సమాజపు కుళ్లు తనపై బడ్డానికి. ఆ ఘన సంకెళ్లనుండి తన మాన ప్రాణాల్ని పదిలంగా కాపాడుకోవాలి. ఆ అమూల్య నిధిని పవిత్రంగా ఉంచలేని మరు క్షణం తన ఈ అశాశ్వత శరీరాన్ని మట్టిలో కలిపేయాలి. అంతే!

• • •

చేతిలో కవరు గాలికి రెపరెప లాడింది. ఆలోచనల నవతలకు నెట్టి కవరు తెరిచింది. "నా శాంతీ! సరిగ్గా ఈ రోజుకు నీవు నాకు దూరమయి సంవత్సరమయింది. జీవితం కష్ట సుఖాల కలయికనీ, వెలుగు నీడల మేలుకలయికతో మిశ్రితమై ఉంటుందనీ అనడమే గాని మన జీవితంలో మనకు లభించిన కష్టమెంత? సుఖ మెంత? బేరీజువేసి చూస్తే కష్టాలవైపే మొగ్గు చూపుతుందనేది నిజం. అలా అంటే సంతోష సమయాన్ని మింగివేస్తుందంటావేమో! లేదు శాంతీ! ఎంతటి ఆనంద సమయంలో కూడా సర్వేశ్వరుని నిండు మనస్సుతో ధ్యానించే నాకు ఈ దుఃఖసమయంలో చేయూత నివ్వలేక పోతున్నాడే! క్రూరంగా నిర్దయగా తనవల్ల కాకనేమో, నీచ [illegible] మాటల ఈటెలతో మన లేత ఎడందలలో చిచ్చుపెట్టి దూరం చేశాడు. ఏం బ[illegible] కానీ.....ఎవరి కెరుక!!!

"ఇవన్నీ ఇప్పుడు అనవసరమే. మమతాన్వితమైన మనస్సు అనుక్షణం గతాన్ని గుర్తుకు తెచ్చి వేపుకు తింటూంది. ఒక్క కోరిక శాంతీ! ఒక్కరోజు—వ్యర్థ జీవితంలో ఒక్క రోజు నీ సన్నిధిని గడపాలని ఉంది..... తేదీనాడు సాయంత్రానికి నీ ప్రేమోల నీ శేఖరం ఉంటాడు. కాదనకు శాంతీ! అంటావేమోననే భయంవల్ల వ్యవధి కూడా లేకుండా చేస్తున్నాను. దానివల్ల నీకే అపకారమూ జరగదు. జీవన్మృతుడైన నీ శేఖరం."

ఉత్తరాన్ని హృదయానికి హత్తుకుని తనివి దీరా మనోవ్యథ తీరేవరకూ విలపించింది శాంతి. సంవత్సరం తర్వాత జీవితంలో ఇక లేదనుకున్న ఆనందం కొన్ని గంటలైనా తనకు లభించబోతూంది. శేఖరం వస్తాడనుకుంటేనే శాంతికి హృదయం ఎగిసి పడుతూంది. శేఖరం వస్తాడు. తన శేఖరం వస్తాడు. తన కే అపకారమూ తలపెట్టననే శేఖరం గుణం తనకు తెలీదూ! మూడేళ్ల సాన్నిహిత్యంలో చెయ్యదలుచుకుంటే ఏమైనా చేసి ఉండేవాడు. ఎంత చనువుగా ఉన్నా హద్దుమీరక విగ్రహం చూపినందుకైనా తన వారికి విశ్వాసం లేకపోయింది. తమా అంతేనా! అయినా తన మనసూ, తనువూ శేఖరానికి కాకపోతే ఇంకెందుకు? తనిక దేనికీ వెరవదు.

ఏది ఏమైనా శేఖరం నిజంగా వస్తే తన సర్వస్వమూ అతడివరం చేయడానికి సిద్ధంగా ఉంది. తర్వాత ఫలిత మేవిధంగా ఉన్నా తనకు లెక్క లేదు. ఆనందాతిరేకంలో మళ్లీ ఇన్నాళ్లకు శాంతి శుష్క పెదవులపై ఒక హాసరేఖ విరిసింది. శుష్కించిన శరీరంలో ఉత్సాహపుటలలు ఉరకలు వేయసాగాయి. రోజంతో నెమ్మదిగా గడిచి నట్లన్పించింది.

కోడి కూతతో ఉలిక్కిపడి లేచింది శాంతి. ఏదో పీడకల లీలగా మదిలో మెదులుతూంటే మనస్సు కలతబారింది. "కలేకదా!" అని ఎంత ధైర్యం చెప్పుకున్నా మనసాగలేదు. అయినా అందుకోబోయే ఆనందాన్నూహించుకుంటూ చకచకా పనులు కానిచ్చింది.

రెండవ పీరియడ్ జరుగుతూండగా అకస్మాత్తుగా డి. ఇ. ఓ. ఊడిపడ్డాడు. అలా చెప్పా పెట్టకుండా వచ్చి అందరినీ తబ్బిబ్బు చెయ్యటం అతగాడి సరదాట. నలభై యేళ్ల వ్యక్తి. తల నెల్లబడుతున్నా అతగాడి అవక తవక పనులకు విసుక్కుంది శాంతి. ఆ క్రూరమైన చూపులు శాంతికి అసహ్యమన్పించాయి. అతడు క్లాసు దాటేవరకూ బొమముడితో ఉండి పోయింది. స్కూలునుండి ఇంటికి ఆఘమేఘాలపై చేరింది. ఉప్పొంగే హృదయంతో ఏ పని చేయాలన్నా తడబాటు తప్పలేదు. సందె చీకటులు నలుమైపులా ముసర సాగాయి. రాఘవరావుగారి పాప పుస్తకాలు చేతబట్టుకుని వచ్చి దీపం ముందు కూర్చుని "చదవనాండీ!" అంది. "చదువు పాపా!" అంటూ గోడకు చేరగిలబడింది శాంతి. మధురస్మృతులు మత్తుమందులా మనసును వశపరచుకుని మత్తెక్కించసాగాయి. మరుగుపడిన మమతలు మళ్లీ తలెత్తి మైపులకలు కలిగించాయి. పూర్తిగా గతంలోకి జారిపోయింది శాంతి. మందహాస రేఖలు మెల్లగా అధరంపై ఆవరించాయి. తనడిగిన ప్రశ్నకు పంతులమ్మనుండి జవాబు రాకపోయేసరికి తలెత్తి చూసింది పాప. తన్మయత్వంలో ఉన్న శాంతిని చూచి విస్మెరపోయింది పాప. ఇన్నాళ్లనుండీ శాంతి నవ్వగా చూడలేదెవ్వరూ! ఎప్పుడూ తలవంచుకుని ఆలోచనలతో సతమతమౌతూండే శాంతి ముఖానఉన్న హాసరేఖ హాసకు ఆశ్చర్య హేతువైంది. పాప మళ్లీ రెట్టించేసరికి ఉలిక్కిపడి వాస్తవిక జగత్తులో కాలిడింది శాంతి. పాప ప్రశ్నకు ఉత్సాహంగా జవాబు చెపుతున్నంతలో స్కూలు ప్యూన్ రంగయ్యవచ్చి "అమ్మగారూ!" అంటూ గడపలో కూలబడ్డాడు.

"ఏం రంగన్నా పనిబడి వచ్చినట్లున్నావ్!" అంది శాంతి మామూలుగా. "మరేనండీ. పెద్దొరికాడ పనాయె" అంటూ నసిగాడు రంగన్న. "అపలింతకీ పనేమిటో చెప్పవేం?" అలవాటయిపోయిన బొమముడి శాంతి ముఖాన్నలంకరించింది. "మరేం లేదండీ! దొరవారు తెల్లారి ఎల్లిపోతారంట. కూసేపయ్యాక మిమ్మల్నొకసారి రమ్మనా రండీ!" చేతులు నలుపుకుంటూ ఇకిలించాడు రంగన్న. ఉండేలు దెబ్బతిన్నంతగా ఉలిక్కిపడి "నాతో ఆయనకేం పనయ్యా! నా క్లాసులో ఇన్‌స్పెక్షన్ పూర్తయిందిగా! అయినా పని ఉంటే మాత్రం స్కూలు టైములోనే గాని వేళగాని వేళల్లో వచ్చి మాట్లాడానికి వీలుకాదు రంగయ్యా! భార్యా బిడ్డలు కలవాడివి, నీకైనా తెలీదా!" కాస్త గట్టిగానే మాట్లాడింది శాంతి, ఒళ్లు మండిపోతూండగా. "మీ ఇష్టమండమ్మగారూ! ఆరు చెప్పమంటే వచ్చాగాని నాకెందుకండీ!" అనుకుంటూ కదిలిపోయాడు. మగదిక్కులేని ఆడదాన్ని చూస్తే లోకాని కింత అలుసా! మర్యాదగా తన మానాన్ని తను బ్రతికేవారిని బ్రతక నివ్వరుగదా! నలుగురూ రాళ్లు రువ్వేందుకు తయారవుతారే! పాపిష్టివాడికి నాయంత బిడ్డ లుండరూ! ఇంతకూ ఒకర్ననేం లాభం! దైవంలాంటి వ్యక్తి శేఖరం తనకు దక్కకపోయాక! ఎల్లుండి శేఖరం వస్తే అతడి గుండెల్లో తల దాచుకుని తన వ్యథంతా చెప్పుకుని తన పాదాల నీడలో చోటివ్వమని అడగాలి. అడిగితే శేఖరం కాదంటాడా? ఎన్నటికీ అనడు. అనలేడు. ఎన్ని జన్మాల కైనా తన దైవం శేఖరమే!

పాపను సాగనంపి తలుపు గడియ వేసుకుని పనులన్నీ ముగించుకుని ప్రక్కమీది కొరిగింది. రేపే ఎల్లుండైతే అన్నంత ఆత్రంతో ఆలోచిస్తూ నిద్రాదేవి ఒడిలో వాలిపోయింది.

టీచర్సు గదిలో అడుగెట్టిన శాంతిని చూసి అందరూ గుసగుస లాడుకోసాగారు. ఏదీ పట్టించుకోని శాంతి సంతకం చేసి క్లాసుకు దారి


**డాక్టర్ వృత్తి చేయండి!**

ఇంటిలో విరామంగా కూర్చొని వుండేప్పుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా, హోమియోపతి చదువుకొని, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజిద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.

వివరములకు వెంటనే వ్రాయండి:


**Indian Homoeopathic College (A.W.P.) Jullundur City**

**నాకాన్**

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవసరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి పరమహంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదవుషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 ఔ. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము

**ఇండియన్ మెడిసన్‌హౌస్,**
విజయవాడ—2.




దొంగలనుండి, క్రూరమృగములనుండి మిమ్ము రక్షించుకోండి. వనభోజనములు, యాత్రలు, నాటకములకు చాలా ఉపయోగమైనది. ఆటోమేటిక్ ఆరు తూటాలుగలది. తేలికైనది. దీని పెద్దశబ్దము, ప్రకాశమైన మంట మిమ్ము ఆపదలనుండి రక్షించును.

| | | | |
|---|---|---|---|
| నెం. | 333 | 444 | 555 |
| ధర రు. | 6 | 8 | 13 |

25 తూటాలు ఉచితం: ఆపైన ప్రతి 100 తూటాలు రు. 3. లెదరు కేసు రు. 4. పోస్టేజి రు. 2. లైసెన్సు అనవసరం. ఒకే ప్యాకింగులో రెండు రివాల్వర్లు తెప్పించుకున్న పోస్టేజి, ప్యాకింగు ఉచితం.

**Bharat Commercial Stores**
**P.B. 63, (APW) Jullundur City.**

తీసింది. గది దాటుతూంటే చీత్కారాలు వినిపించాయి. "ఏమిటోలే !" అనుకుంటూ దాటిపోయింది. తన క్లాసుగోకి ఎవరూ పెట్టిన శాంతికి స్పృహ తప్పినంత పనైంది. అసహ్యమైన బొమ్మలు బోర్డును అలంకరించాయి. నీచ పదజాలం శాంతికీ, ఆ మహానుభావుడు డి. ఇ. ఓ. కీ సంబంధాన్ని సూచిస్తూంది. క్లాసులో పిల్లలు దిక్కుముఖాలతో టీచర్ని చూడసాగారు. అధరం వణికిపోతూంది. కళ్లు మసకబారాయి. ఆవేదనను అణచలేకపోయింది. "అమ్మా !" అంటూ కుప్పలా కూలిపోయింది. గొల్లుమంటూ పిల్లలు చుట్టు ముట్టారు. మరుక్షణంలో హెడ్‌మిస్ట్రెస్ ఊడిపడిం దక్కడికి. శాంతికి స్పృహ వచ్చేసరికి ఆఫీసుగదిలో తన ప్రక్కన హెడ్‌మిస్ట్రెస్ కనిపించింది. ఆమెను చూడగానే పసిబిడ్డలా విలవిల్లాడుతూ "ఏమి టండీ ! ఈ అన్యాయం !" అంది. హెడ్‌మిస్ట్రెస్ మౌనంగా ఉండిపోయింది. ఆమె మౌనం శాంతిపై ఆమెక్కూడా నమ్మకం లేదని సూచించింది. గొల్లున ఏడుస్తూ "మీరూ ఈ అన్యాయాన్నామోదిస్తారా ! నా పవిత్రతను శంకిస్తున్నారా ! జీవితంలో పూర్తిగా ఓడిపోయి, హృదయ విదారకమైన వేదనను అనుభవిస్తూ నిర్జీవ జీవితాన్ని గడుపుతున్న నాపై ఎవరీ అపనింద వేశారు ? నా తండ్రి అంతటి వయస్సు వాడితో నాకు సంబంధమా ! ఏమిటండీ ఈ అక్రమం !" ఇక మాట్లాడలేక వెక్కి వెక్కి ఏడుస్తూ ఉండిపోయింది. ఆమె నెమ్మదిగా "ఈ పరిస్థితుల్లో నే నేమీ చెప్పలేనమ్మా! నీలో దోషం లేదని నా అంతరాత్మ ఘోషిస్తూంది. కాని లోకం నోరు మూయను మూకుడుందా ? ధైర్యం వహించు" అంటూ ఓదార్చింది.

తెల్లవారుజామున మెయిల్లో దిగిన ఓ యువకుడు తెల్లారేదాకా స్టేషన్‌లో ఉండి తెల్లారగానే ఉప్పొంగే హృదయాన్నదిమి పట్టుకుని ఆ వీధిలో ప్రవేశించాడు. ఆ ఇంటిముందున్న గుంపులోని ఒక వ్యక్తిని ఫలానా టీచరు ఇల్లెక్కడని అడిగాడు. ఎగా దిగా చూచి లోనికి దారి చూపాడు అతడు. నిర్ఘాంతపోతూ లోని కడుగిడిన ఆ యువకుడు కొయ్యబారిపోయాడు. పలుచదరంగా ఉన్న గది మధ్య దూలానికి శాంతి శరీరం వ్రేళ్లాడుతూంది. అతడి ఆనందమంతా ఆవేదనంగా మారిపోయింది మరుక్షణంలో. సజీవంగా ఉన్నా అతడి గుండె స్పందించటం మానివేసింది. "ఎవరండీ మీరు?" గుంపునుండి వచ్చిందొక ప్రశ్న. నిశ్చలమూ, నిర్నిమేషమూ అయిన అతడి దృష్టి ప్రక్కకు మళ్లింది. రెపరెపలాడుతున్న కాగితమొకటి బల్లపైనుండి తన్నందుకోమంది.

# విధిబలీయం

"నా దైవం శేఖరానికి,

వెయ్యి కళ్ల వెలుగుతో మీ రాకకై నిరీక్షిస్తూ పవిత్ర హృదయంతోపాటు పవిత్ర శరీరాన్ని కూడా మీ కర్పించాలనుకున్నాను. ఇప్పటిక్కూడా పవిత్రత నన్నెడబాయలేదు. కాని నీచపు నిందయొక్క నీడమాత్రం నాపై ప్రసరించి నా అంతానికి కారణభూతమైంది. గడిచిన బాధలన్నీ మరిచి మీ తలపుల తన్మయత్వాన్ని ఆస్వాదిస్తూ ఉన్మత్తనై ఉన్నక్షణాన నాపై ఈ పాపపు లోకం పగబూని నీలాపనిందను మోపింది. ఈ నిందను మీరూ నమ్మితే ! ! ! నాకిక ముక్తి అనేది లేదు. కాని మీకు తెలుసు. . .పవిత్రత మనస్సులోనేకాక నా తనువులో కూడా ఈ క్షణం వరకూ నైర్మల్యం నిలిచిఉందని. విధిబలీయమైంది. నన్ను సర్వదా మీనుండి దూరంచేసి వికటాట్టహాసంతో ఎగసిపడుతూంది. మరో జన్మలోనైనా మీ నీడను బ్రతగ్గలిగే భాగ్యం లభిస్తే చాలు. . . మీ శాంతి."

ఉత్తరంపై కన్నీరు జాలు వారింది. వ్రేలాడుతున్న శాంతి శరీరాన్ని నెమ్మదిగా క్రిందికి దించాడీ యువకుడు. . .కాదు. . .శేఖరం. తలవైపుగా దీప ముంచాడు. చూపరుల కది వింతగా తోచింది. అంతలో అందర్నీ తోసుకుంటూ వచ్చిన రంగయ్య "తల్లీ ! ఈ పాపమంతా నాది తల్లీ !" అంటూ శాంతి నిర్జీవ పాదాలపై బడ్డాడు. శేఖరం నిర్నిమేష దృక్కులతో చూడసాగాడు. జరిగిన అన్యాయాన్ని శోధిస్తూ అందరికీ చెబుతున్నాడు రంగయ్య. తన కోర్కె తీర్చలేదన్న కక్షతో ఆ డి. ఇ. ఓ. రంగన్న చేతుల్లో అయిదు రూపాయల నోటుంచి చెని కొరికాడట. స్వామి భక్తిని ప్రకటించేందుకు రంగయ్య చేసిన ప్రచారం పవిత్ర ప్రాణిని అంతం చేసింది. అయిదు రూపాయలకు ఆ జన్మాంతమూ అనుభవించాలిసినంత ఆవేదనను కొనుక్కున్నాడు రంగయ్య. కామాంధుని క్రూర చర్యకు ఫలితంగా ఒక నిండు జీవితం బలైతే మరో హృదయం నిలువునా దగ్ధమైంది.

శాంతి తలపై తన చేతినుంచి కూర్చున్న శేఖరానికి దోషాలూ, అన్యాయాలూ, అక్రమాలూ ఏవీ కన్పించటం లేదు. జన్మజన్మాంతరాల బంధమనుకున్న తన శాంతి అన్ని బంధాల్నీ తెంచుకుని ఈ కష్టలూ, కల్మషాలూ లేని స్వచ్ఛంద స్వర్గధామాన్ని చేరుకుంది. అదొక్కటే అతడికి తెలుసు. సంతత ధారాపాతంగా వర్షిస్తున్న కన్నీరు శాంతి ప్రశాంత వదనంపైబడి క్రిందికి జారిపోతూంది. ఒక్కొక్కరే మొక్కు తగ్గారు. ప్రొద్దు ఎంత పైకిపోతున్నదీ గమనించని శేఖరాన్ని హెచ్చరించ లేద్వరూ! అయినా మరి కాసేపటికి అవినాభావ సంబంధంతో రాఘవయ్య దంపతులు అప్పటికే ప్రక్కన నిలబడగా శాంతిని నిదనతనంతో సాగనంపి సద్గతి కలిగించాలనే సచ్చింతనతో ఆ మృతశరీరపు గళసీమలో పసుపు కొమ్ముమ గట్టిన మాత్రాన్ని గట్టి నుదుట కుంకుమ దిద్దిన శేఖరం, అదే చేతులతో చితికి నిప్పంటించాడు. అగ్నిజ్వాలలగుండా అనంత పథంలో కెగసిపోతున్న శాంతి ఆత్మకు సంపూర్ణ శాంతినిచ్చాడు తనలో అశాంతిని మిగుల్చుకున్న శేఖరం. పంచభూతాత్మకమైన మానవ జీవితపు మరో లోకపు ప్రయాణమదీ.

అర్ధరాత్రి ఆకలితో గర్జించే పుండరీకంలా రైలుఇంజన్ ఒక్కసారి గాండ్రించి ముందుకు సాగింది. మహోదధిలోని మహోన్నతశిఖరచుంబి తాలవంటి ఉత్సాహపుటలల నదిమిపట్టుకుని ఆఘమేఘాలతో పోటీపడుతూ ఆనందం అంతా తనదే అనుకుంటూవచ్చి, అనంత ఆవేదనను గుండెలను పిండిచేసే వ్యధనూ అదే గుండెలో పదిలంగా దాచుకునితిరిగి వెళ్తున్న జీవన్మృతుడు, శేఖరంకూడా అందులోని ప్రయాణికుడయ్యాడు. ★


## సోవియట్ భూమి

చందా ఇప్పుడుచెల్లించి బహుమతులు పొందండి !

ఇంగ్లీషు, తెలుగు, కన్నడం, ఒరియా, హిందీ, తమిళం, మహారాష్ట్రం, బెంగాలీ, ఉర్దూ, మలయాళం, గుజరాతి, అస్సామీస్, పంజాబి, నేపాలి భాషలలో ప్రచురింపబడును.

తగ్గింపు రేట్లు :

( 1961 నవంబరు 1 నుంచి డిశంబరు 31 వరకు )

| | 1. సం. | 2 సం. | 3 సం. |
|---|---|---|---|
| ఇండియన్ & నేపాలిభాషలు | రు. 4/— | రు. 7/— | రు. 10/— |
| ఇంగ్లీషు— | రు. 5/— | రు. 9/— | రు. 13/— |

బహుమతులు :

చందాదారులకు 7 షీట్ల క్యాలెండరు, రోదసీ గురించి సోవియట్ అన్వేషణ అనే పుస్తకము (1962 లో ప్రకటింపబడును) బహూకరింపబడును. కోరినవారికి రష్యన్ భాషలో పాఠాలు కూడా పంపబడును.

మీ చందాలను మా స్థానిక ఏజంటువద్ద చెల్లించండి. లేదా మాకు పంపండి.

INFORMATION DEPARTMENT
Embassy of the U.S.S.R. in India,
25, Barakhamba Road, New Delhi-1.